విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 26, ఏప్రిల్ 2023

భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : భవన నిర్మాణ కార్మికులను ఆదుకునేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఏఐటీయుసి మండల కార్యదర్శి రామకృష్ణ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన సీపీఐ నాయకులు సూర్యనారాయణతో కలిసి భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ భవన కార్మికుల సంక్షేమ బోర్డు ఉన్న కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. బిల్డింగ్ నిర్మాణ పనుల్లో కార్మికులు ప్రమాదవశాత్తు గాయపడిన కొన్ని సందర్భా లలో ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వం నుండి బాధిత కుటుంబాలకు ఎలాంటి సహాయం అందకపోవడం దురదృష్టకరమన్నారు. భవన నిర్మాణ కార్మికులకు కోట్ల రూపాయల్లో ప్రభుత్వం సెస్సు వసూలు చేస్తున్న కార్మికులను ఆదుకోవడం లేదని, 2009లో ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పథకాన్ని ప్రారంభమైన, తండ్రి పథకానికి తన యుదు తూట్లు పొడుస్తూ నిర్మాణ కార్మికులకు మొండిచేయి చూపిస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కార్మికులకే ఖర్చు చేయాలని, వాడుకున్న నిధులని తిరిగి బోర్డుకు జమ చేయాలని, పెండింగ్ క్లెయిమ్స్ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు పథకాలు అమలు అయ్యేవరకు ఐక్య కార్యాచరణ ఉద్య మాలు చేపడతామని హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయకుంటే 2024లో ప్రభుత్వానికి భవన కార్మికులు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

బిల్లు లేకుండా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : విత్తన డీలర్లు బిల్లు లేకుండా రైతులకు విత్తనాలు అమ్మినట్లయితే అటువంటి వారిపై కఠినమైన చర్యలు తప్పవని నందికొట్కూరు ఏడిఏ విజయ శేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ఆత్మ భవనం నందు విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పత్తి, మిరప, మొక్కజొన్న విత్తనాలతో పాటు పలు రకాల వ్యవసాయ విత్తనాలను ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ధరలకు అమ్మిన బిల్లు లేకుండా విక్రయిం చిన అలాంటి డీలర్ల పై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. లూజు విత్తనాలు కాకుండా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచి ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాలన్నారు. నకిలీ విత్తనాలను రైతులు కొనరాదని సూచించారు. విత్తనాలు కొన్న ప్రతి రైతు కొన్న విత్తనాలకు బిల్లును కచ్చితంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రావణి, టెక్నికల్ ఏవో కల్లి మునిస, వివిధ విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలు

విశాలాంధ్ర - డోన్ : జాతీయ విద్యా విధానంకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ పులిశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు రంగరత్నం అన్నారు. స్థానిక ఐటిఐ కళాశాలలో మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.సందర్భంగా మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం విద్యా విధానంలో సమూల మార్పులు చేస్తామని విద్యా కాషాయకరణ చేయడం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించడమే అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందే తడువుగా నేను అమలు చేస్తానని పూనుకోవడం సమంజసం కాదని ఆయన కేసుల కోసమే తప్ప మరొకటి కాదని అన్నారు. భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.

మండల నూతన కమిటీ ఎంపిక : అధ్యక్షుడు కె. సిద్ధార్థ ప్రధాన కార్యదర్శిగా ఎన్ కె.రామ్మోహన్, ఆర్గనై జింగ్ కార్యదర్శి జి.మనోజ్,ఉపాధ్యక్షులుగా భరత్‌కుమార్,కంబగిరి రాముడు,కిరణ్‌కుమార్,సహాయ కార్యదర్శులు శ్రీనివాసులు, రవికుమార్, మద్దిలేటి ఎంపికయ్యారు.

డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - నందికొట్కూరు : మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి డ్రైనేజీ సమస్య లను త్వరి త్వరగా పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ కిషోర్ అన్నారు. మంగళ వారం ఉదయం పట్టణంలోని నాలుగవ వార్డులో కౌన్సిలర్ జయమ్మతో కలిసి పర్యటించి వార్డు సమస్యలపై ఆమెని అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రధానంగా మా వార్డులో డ్రైనేజీ సమస్యతో ప్రజలు చాలా ఇబ్బందు లు పడటం జరుగుతుందని కమిషనర్ కు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ వార్డులో ఒక కాలువ లేకపోవడం చాలా బాధాకరమని కుండా కొత్త డ్రైనేజీ కాలువలు నిర్మిస్తామని చైర్మన్‌తో చర్చించి అన్ని సమస్యలకు తప్పకుండా పరిష్కారం చేస్తామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. వీరితోపాటు వార్డు ఇన్చార్జి బోయ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ ప్రకాష్ చర్యలు ప్రభుత్వ పాఠశాలల మనుగడకే ప్రమాదం

విశాలాంధ్ర - నంద్యాల : ప్రవీణ్ ప్రకాష్ చర్యలు ప్రభుత్వ పాఠశాలల మనుగడకే ప్రమాదమని ఎస్టియు నాయకులు పేర్కొన్నారు. ఎస్టియు నంద్యాల జిల్లా కార్యాలయం నందు మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు అజాం బేగ్, రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాల కృష్ణలు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పాఠశాలల సందర్శన పేరుతో పాఠశాలలు, సెలవు రోజుల్లో విద్యార్థుల ఇండ్లకు వెళ్లి ఉపాధ్యా యులను, విద్యాశాఖ అధికారులను చులకన చేస్తూ, అవమానం చేసే విధంగా మాట్లాడమే కాకుండా, ఆ విషయాలను సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేయడం చూస్తూ ఉంటే ఉద్దేశపూర్వకంగా తల్లిదండ్రుల్లో అభద్రతాభావం కల్పించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరకుండా నిర్వీర్యం చేసి, ఆ పాఠశాలలు మూసివేయడమే కర్తవ్యంగా పనిచేస్తున్నట్లులు అర్థమవుతుందన్నారు. ఇప్పటికే జాతీయ విద్యా విధానం పేరుతో 1వ తరగతిలో విద్యార్థుల ప్రవేశ వయసును ఐదు సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాలు పెంచడం, 3,4,5తరగతులను గ్రామాలకు దూరంగా ఉన్నత పాఠశాలల్లో విలీనంతో పిల్లలు లేరనే కారణ ంగా ఉపాధ్యాయ పోస్టులను కుదించడం, విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12సి(3) ప్రకారం కార్పొరేట్ పాఠశా లల్లో 25% ఒకటవ తరగతి లో ప్రవేశానికి అడ్మిషన్లు కల్పిస్తూ, వారి ఫీజులను ప్రభుత్వామే అమ్మఒడి కింద చెల్లిస్తుందని చెప్పడం వంటి అంశాలు చూస్తూ ఉంటే వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేరకుండా ప్రవేటు కార్పొరేట్ పాఠశాలలను ప్రోత్సహించడంలో భాగమేనని తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా వారి వైఖరి గనుక మార్చుకోకపోతే ఎస్టీయు సంఘ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించి, పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. దేవేంద్రా రెడ్డి, బాలసుబ్బయ్య,యల్.సుబ్బయ్య, ప్రసాద్,నాగేశ్వర్ నాయక్,గుర్రప్ప పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : తోపుడు బండ్లు, వీది వ్యాపారస్తులు, మార్కెట్లో వ్యాపారస్తులు తప్పక నిబంధనలు పాటిం చాలని తునికల కొలతల అధికారి ఖాజా హుస్సేన్ అన్నారు. మంగళవారం తోపుడు బండ్లు, వీధి వ్యాపారస్తుల తూనికలను ఖాజా హుస్సేన్ పరిశీలిం చారు. వ్యాపారస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వినియోగదారులు వ్యాపారస్తుల నుండి కొనుగోలు చేసిన పండ్లు, కూరగాయలను తూకం వేసేటప్పుడు పరిశీలించి కొనుగోలు చేయాలని కోరారు. టెక్నికల్‌అసిస్టెంట్ మనోహర్ సింగ్‌తూనికల కొలతలశాఖసిబ్బంది‌శ్రీనివాసులు, మనోహర్ పాల్గొన్నారు.

మలేరియా పై అవగాహన

విశాలాంధ్ర - అవుకు : ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి మలేరియా పై అవగాహన మలేరియా చికిత్స మరియు నివారణ చర్యలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ జి.నవీన్ సూపర్వైజర్లు కే. కమాల్ సాహెబ్, వేణు గోపాల రాజు, దానమ్మ, తెరి సమ్మ, పీహెచ్ఎన్‌మల్లేశ్వరి,కమ్యూనిటీహెల్త్ఆఫీసర్స్‌పి.ఎన్.ఎంలు పాల్గొన్నారు.

చాగలమర్రి : పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. వైద్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వ హించారు. గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. మలేరియా రాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యులు ఇమ్రాన్ తెలియజేశారు. సిహెచ్‌ఓరమణమ్మ, సూపర్వైజర్లు రామ లింగారెడ్డి, రామచంద్రుడు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మిడుతూరులో ఎడ్ల పందేలు

విశాలాంధ్ర - మిడుతూరు : మండల కేంద్రమైన మిడుతూరులో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం సందర్భంగా మే 2న గడేపు ఎద్దుల పందెములు నిర్వహిస్తున్నట్లు కాతా మోహన్ రెడ్డి, మొలక సీమ నాగేష్ ,కురువ గోవిందు మంగళవారం తెలిపారు. మొదటి బహుమతి 10,000 వేలు రెండో బహుమతి 7,000 వేలు, మూడవ బహుమతి 5,000 వేలు , నాలుగో బహుమతి 3,000 వేలు, అందజేస్తామన్నారు. పోటీలలో పాల్గొనే వారు ప్రవేశ రుసుము రూ:200 చెల్లించాలన్నారు.గడేపు ఎద్దుల పందెమునకు మిడుతూరు గ్రామ గడేపు ఎద్దుల మాత్రమే పందెములలో పాల్గొనాలని తెలిపారు. ఇతర గ్రామాలకు చెందిన గడేపు ఎద్దులకు అర్హత లేదన్నారు. కావున గ్రామానికి చెందిన గడేపు ఎద్దులు అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు గెలుకోవాలని కమిటీ మెంబర్స్ పిలుపునిచ్చారు.

1కోటి 60లక్షల అభివృద్ధి పనులను ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు వైయస్ నగర్‌లో 1కోటి 60లక్షల అభివృద్ధి పనులను కౌన్సిలర్ సావిత్రమ్మ, జిల్లా కల్చరల్ వింగ్ అధ్యక్షులు టీవీ రమణ ఆధ్వర్యంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు ప్రారంభించారు. వైయస్ నగర్ లో 80 లక్షల వ్యయంతో నిర్మించిన మెయిన్ డ్రైన్ ను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే 80 లక్షలతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు నంద్యాల పట్టణంలో అభివృద్ధి జరగడంలేదని తామంతా కాకమ్మ కబుర్లు చెబుతున్నామని విమర్శించడం సరికాదన్నారు. నంద్యాల పట్టణంలో ఇప్పటికి జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించాలని అనవసర వ్యాఖ్యలు చేయరాదని హితవు పలికారు. కేవలం వైయస్ నగర్ లోని 38వవార్డులో నేడు 80 లక్షల వ్యయంతో మెయిన్ డ్రైన్ ప్రారంభించామని తెలిపారు. అలాగే పట్టణంలోని వార్డులలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని, చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాంశావళి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిమ్మా నాగన్న, అంకాలయ్య బాబురావు, సోమశేఖర్, జకీర్, కృష్ణ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫేస్ యాప్, ఆన్లైన్ పరీక్షలను రద్దు చేయాలి

విశాలాంధ్ర - డోన్ : ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో చేసి ఫేస్ యాప్ ను ఆన్లైన్ పరీక్షల విధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యు రంగరత్నం, డోన్ మండల ప్రధాన కార్యదర్శి ఎన్ కె రామమోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఐటిఐ కళాశాల ముందు రోడ్డుపై ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు కె.సిద్ధార్థ అధ్యక్షతన ఆందోళన నిర్వహించారు. మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా పేద విద్యార్థుల ను ఉపాధి కోర్సులకు దూరం చేయడంలో భాగంగానే ఫేస్ యాప్ ను ఆన్లైన్ పరీక్షల విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఇది సమంజసం కాదని వారు అన్నారు. ఐటీఐ కళాశాలలో పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు చేరుతుంటారని వారికి ఆన్లైన్ పరీక్షల పట్ల అవగాహన ఉండదని ఇంజనీరింగ్లో లేని విధానాన్ని ఐటిఐ కళాశాల విద్యార్థులకు పెట్టడం వారిని అయోమయానికి గురి చేయడమే అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఐటిఐలలో విద్యార్థులకు అందుబాటులో ప్రయోగ పరికరాలు అందుబాటు లో ఉంచకుండా విద్యార్థులను ఉపాధి చేయమంటే ఎలా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫేస్ యాప్ ను రద్దుచేసి ఆన్లైన్ పరీక్షల విధానాన్ని ఎత్తివేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోజ్, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, భరత్ కుమార్, మద్దిలేటి, రవి,రాముడు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

చెంచుల జీవనోపాధికి కృషి చేస్తాం

విశాలాంధ్ర - వెలుగోడు : అటవీ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చెంచులు అటవిలోకి వెళ్లి జీవనోపాధి కొరకు వెదురు నరుకుతున్నా రని, వెదురు నరకడం చట్టవ్య తిరేకమని వారికి ఇతర జీవనోపాధి చూపిస్తామని వెలుగోడు అటవీ రేంజి అధికారి పి.మహమ్మద్ అబ్దు ల్ ఖాన్ పేర్కొన్నారు. వెలు గోడు పట్టణంలో ని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా మంగళవారం అటవీశాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి సంరక్షణ, అటవీ సంరక్షణ, అగ్నిప్రమాద నివారణ చర్యలపై చెంచులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజి అధికారి మాట్లాడుతూ అడవిలోకి వెళ్లకుండా ఉంటే మీ సమస్యలు పరిష్కరించి, మీ భర్తలను, కొడుకులను ప్రొటక్షన్ వాచర్లుగా 6మందిని తీసుకుంటామన్నారు. డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ 60మందికి ఇళ్లస్థలాలు ఇచ్చామని,వారికి ఐటిడిఏ వారితో సంప్రదించి ఇల్లు నిర్మించి ఇస్తామని, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు లేనివారు పొందాలన్నారు.ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ కె.జి.నాయక్ మాట్లాడుతూ నన్నారి గడ్డలు, బంక, ఉసిరికాయలు, తేనె, ముష్టి గింజలు, కంద గడ్డలు మాత్రమే చెంచులు తెచ్చుకోవాలని, అటవిలోకి వెళ్లుటకు జి.సి.సి నుంచి గుర్తింపు కార్డులను తీసుకోవాలని, ఎవరికయినా లేకపోతే తీసుకోవాలన్నారు. అంటీకరేప్షన్ రేంజి అధికారిసుభాష్,స్పెషల్ స్క్వాడ్ రేంజి అధికారి శ్రీకాంత్, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మహానంది, ఈదన్న, వీఆర్వోలు జాబివుల్లా, చక్రధర్, అన్వర్ బీట్ ఆఫీసర్ పద్మావతి, ప్రొటక్షన్ వాచర్లు, కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ అరెస్ట్

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలో ఈ నెల 20వ తేదీన చైన్ స్నాచింగ్‌కి పాల్పడిన యువకుడిని బేతంచెర్ల పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వివరాలలోకి వెళితే గౌరీ పేటకు చెందిన అంగన్ వాడి టీచర్ మధుర వాణి ఒకటవ సచివాలయంకు వెళ్లి,తిరిగి వచ్చే క్రమంలో యువకుడు ఏపీ 39 ఆర్వి 4452 అనే నెంబర్ గల ద్విచక్ర వాహనం లో వచ్చి,2.5 తులాల బంగార గొలుసు అపహరణ చేసిన విషయం తెలిసిందే.దొంగ తనానికి పాల్పడిన యువకుడు మద్దికెర గ్రామానికి చెందిన వ్యక్తి కాగా,ప్రస్తుతం మండలంలోని రాహిమాన్ పురం గ్రామంలో అతని అన్న కురువ యల్ల రాముడు దగ్గర ఉంటూ, ఇలా దొంగ తనాలు చేస్తూ ఉండేవాడని, అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి పట్టుకొని 2.5 బంగారు తులాల గొలుసు స్వాధీనం చేసుకున్నామని,యువకునితో పాటు దొంగ తనానికి ఉపయోగించిన బైక్ ని సీజ్ చేసి, రిమాండ్ పంపినట్లు ఎస్సై శివ శంకర్ నాయక్ తెలిపారు.తక్కువ వ్యవధిలోనే కేసును ఛేదించి,బాధితురాలికి బంగారు గొలుసను అందజేయడం తో ఎస్సై తో పాటు సిబ్బంది గురు బాబు, తిరుమలయ్య, శ్రీకాంత్, అశోక్ లను డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలం ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఊర్లకు వెళుతుంటారని,ప్రజలు అప్రమ త్తంగా ఉండి బంగారం, విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్ర పరుచుకోవాలని, ఊర్లో లేని సమయంలో పోలీసులకు సమాచారం ఇచ్చి వెళితే గస్తీ సెక్యూరిటీని పెంచి,దొంగతనాలుజరగకుండాచూసేందుకుచర్యలు తీసుకుంటామని అన్నారు.

రాజ్యాంగాన్ని మారుస్తున్న కేంద్ర ప్రభుత్వం

విశాలాంధ్ర - బనగానపల్లె : రాజ్యాంగాన్ని బీజేపీ మారుస్తుందని సీపీఐ నాయకులు ఆరోపించారు. మంగళవారం సీపీఐ జాతీయ పిలుపులో భాగంగా బనగానపల్లె పట్టణంలో11వ రోజు సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బిజెపి ప్రభుత్వం ఒకే దేశం,ఒకే భాష, ఒకే విద్య,ఒకే పన్ను, విధానాన్ని బలవంతంగా రుద్దుతుంది విమర్శించారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వా ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య, ఏఐటియుసి జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ

శివ బాలకృష్ణ,సీపీఐ నాయకులు శివ నాగయ్య, ఏఐటియుసి అధ్యక్షులు కుళాయి స్వామి, సీపీఐ సభ్యులు కైప భాష, సుబ్రహ్మణ్యం, గంగన్న, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - పగిడ్యాల : మండల పరిధిలోని లక్ష్మాపురం 1,2, సచివాలయ పరిధిలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్, కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ హాజరు కానున్నట్లు తెలిపారు. సంబంధిత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

శెట్టివీడులో శ్రమదానం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని శెట్టివీడు గ్రామంలో చాగలమర్రి వాసవీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. గ్రామంలో విద్యార్థులంతా కలసి మంగళవారం గ్రామంలోని పురవీధుల్లోని చెత్తచెదారాన్ని తొలగించి పరిశుభ్రతకు పాటుపద్దారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మహేశ్వరయ్య మాట్లాడుతూ వారం రోజుల పాటు గ్రామంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహించడం. జరుగుతుందన్నారు. కాలనీల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ప్రిన్సిపాల్ సాబుద్దీన్, వాసవీ విద్యాసమాజం అధ్యక్షులు మదళ్లపల్లె సత్యనారాయణ, సభ్యులుపుల్లారెడ్డి, గుప్తా పాల్గొన్నారు.

పీఎం వాసల్య పథకానికి చివరి అవకాశం

విశాలాంధ్ర - శిరివెళ్ల : అటవీ ఉత్పత్తులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న నిరుపేద అడవి బిడ్డలు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు ప్రధాన మంత్రి వాత్సల్య పథకానికి దరఖాస్తు చేసుకున్న అడవి బిడ్డలు అయినటువంటి చెంచులు కుల ధృవీకరణ పత్రం జారీ కాకపోవడంతో దరఖాస్తులు రిజెక్ట్ అయినట్లు సచివాలయ అంగన్వాడి నిర్వాహకులు తెలిపారన్నారు. దిక్కుతోచని చెంచులు సుమారు 30కిలోమీటర్లు ప్రయాణించి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకోవడంతో సమస్య పరిష్కారించే అధికారులు అందుబాటులో లేకపోవడం అడవి బిడ్డలైన చెంచు కాలనీ మహిళలు మరింత ఆందోళనకు గురయ్యారు. కొందరు తప్పుడు నివేదిక ఇవ్వడం వల్లనే కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడం లేదని చెంచు మహిళలు వాపోయారు. గ్రామంలోకి అధికారులు వచ్చి తమ స్థితిగతులను జీవన ప్రమాణాలను పరిశీలించి మాకు గతంలో ఇచ్చినటువంటి కుల ధ్రువీకరణ పత్రం ఆధారంగా, ఆధార్, మరియు విద్యారత పత్రాలలో ఉన్నటువంటి కుల ధ్రువీకరణ ఆధారంగా తక్షణమే క్యాస్ట్ సర్టిఫికెట్‌లు మంజూరు చేసి ప్రధానమంత్రి వాత్సల్య పథకానికి లబ్ధి పొందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వారి వెంట ప్రజాసంఘాల నాయకులు జజ్జారి మరియాదాస్,చిరంజీవి,రాష్ట్రనాయకురాలుకేశివ నాగమ్మ పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి చొరవతో టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఆళ్లగడ్డ ఆసుపత్రి టీడీపీ భాగం సూపర్వైజర్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వ వైద్యశాలలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక చొరవతో 39 మంది టీబీ క్షయ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొని తమ సొంత నిధులతో ప్రతి ఒక్కరికి ఐదు వందల రూపాయల విలువ చేసే పౌష్టికాహారం కిట్లను అందజేయడం జరిగిందని తెలిపారు. తమ ఆసుపత్రిలో టీబీ రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడమే కాక ఉచిత వైద్యం అందించడం జరుగుతుందని తెలియజేశారు. రోగ లక్షణాలు కనపడిన వారు వెంటనే వచ్చి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని ఆయన తెలిపారు.

ఉపాధి పనుల తనిఖీ

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని వన్మక్కల బనకచర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీడీ అన్వర్ బేగం మంగళవారం తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి పనుల్లో ఆరోజు వచ్చిన వారికి మాత్రమే వెయ్యాలని ముందుగా పనులు ప్రారంభించినప్పుడు ఒక ఫోటోను 4 గంటల తర్వాత మరొక ఫోటోను తీసి యాప్లో నమోదు చేయాలని ప్రభుత్వ నిబంధనలో వున్న కొలతల ప్రకారం చేయాలన్నారు. వేసవిలో ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నందున వృద్ధులకు పిల్లలకు ప్రత్యేక సదుపా యాలు కలిగించాలని ఎండ వడా తాకకుండా ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేయాలన్నారు. మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలనిఎలాంటి అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈమె వెంట ఏపీవో విమలమ్మ టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

హత్య కేసులో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - బనగానపల్లె : నాలుగు రోజు క్రితం యన్నకల గ్రామంలో భార్యను హత్య చేసిన భర్త నాగప్రసాద్ పోలీసులు మీడియా సమక్షంలో ప్రవేశపెట్టి వివరాలు తెలియజేశారు. పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు డోన్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పోలీస్‌స్టేషన్ కేసులోని ముద్దాయి అయిన కొర్రపాటి నాగ ప్రసాద్, వయస్సు 38 సం.లు తండ్రి కొర్రపాటి కొండయ్య యనకండ్ల గ్రామం, 24.04.2023వ తేది ఉదయం 08గంటకు బనగానపల్లె మండలం, యనకండల గ్రామా వీఆర్ఓ వద్దకు వెళ్లి ఈ కేసులోని ముద్దాయి కొర్రపాటి నాగ ప్రసాద్ తాను 20.04.2023 వ తేదిన తెల్లవారుజామున 03.30 గంటలకు తన భార్య కొర్రపాటి మాధవి ని ఇంట్లో పడుకొని వుండగా తాను రోకలి బండతో తలపై కొట్టి చంపినాను అని నేరము ఒప్పుకొని, అందుకు గల కారణం తన భార్య వేరే వారితో తరచూ సెల్ ఫోన్లో మాట్లడుతూ వుంటుంది, తన భార్య వేరే వారితో అక్రమ సంబంధం పెట్టుకుందని అను మంతో, ఎన్ని సార్లు చెప్పిన తన ప్రవర్తన మార్చుకోలేదని హత్య చేసినట్టు తెలిపారు.వీరికి ఒక కుమారుడు కూతురు కలదు.సిఐ మల్లికార్జున గుప్తా, ఎస్సైలు నవీన్ బాబు, వీరాంజనేయులు పోలీసులు పాల్గొన్నారు.

రాంకో మైనింగ్ పై రైతులు ఆందోళన

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కలవటాల గ్రామ పరిధిలో రాంకో మైనింగ్ పై రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగు పొలాల మధ్య మైనింగ్ చేపట్టి మినరల్స్‌ను తరలిస్తుండడంతో పంట పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మైనింగ్ సమీపంలో పంటలను సాగు చేస్తున్న రైతులు పుల్లయ్య,శ్రీకాంత్ రెడ్డి, పుల్లారెడ్డి, చెన్నారెడ్డి,నారపురెడ్డి, రామేశ్వర్ రెడ్డి తదితరులు రాంకో చేపట్టిన మైనింగ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. మైనింగ్ నిర్వహణలో భాగంగా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేయడంతో పాటు మినరల్స్ ను తరలిస్తుండడంతో సాగు చేసిన చీని మిరప తదితర పంటలపై దుమ్ము ధూళి పడుతుండడంతో పంటలు దెబ్బతింటు న్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ అనుమతులపై కూడా రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ పంటలను కాపాడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

కౌలు రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలోని ఆర్.పాంపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు చాబోలి మధు (38) క్రిమిసంహారక గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి అందిం చిన సమాచారం మేరకు మృతుడు తనకున్న 0.75 ఎకరాలు సొంత పొలంతో పాటు ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సీడు పత్తి సాగు చేశాడు. కుటుంబ ఖర్చులు, పెట్టుబడుల నిమిత్తం ప్రైవేట్ వ్యక్తుల వద్ద రూ. 13 ల వరకు అప్పులు చేశాడు. గత మూడు సంవత్సరాలుగా పంట దిగుబడులు అంతంత మాత్రమే రావడంతో నష్టాలను చవిచూశాడు. దీంతో తీసుకున్న అప్పులు చెల్లించాలని ఒత్తిడి పెరగడంతో మనస్థాపం చెంది సోమవారం రాత్రి సమయంలో క్రిమిసంహారక గుళికలు మింగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన బంధువు సురేంద్ర ప్రథమ చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించాడు. అక్కడినుండి మెరుగైన వైద్య సేవల కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో బంధువులు చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు మృతుడి భార్య మద్దిలేటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - మిడుతూరు : మండల కేంద్రమైన మిడుతూరులో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.నాగశేషాచలరెడ్డి మంగళవారం తెలిపారు. స్థానిక ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు,ఎంపీటీసీలు హాజరు కావాలన్నారు. అంతేకాక మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ఆయా శాఖలకు సంబంధించి తమ ప్రగతి నివేదికలను తయారు చేసుకొని హాజరుకావాలని తెలిపారు.

డీసీఎం బోల్తా..త్రుటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణ శివార్లలోని లింగం దిన్నె క్రాస్ రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం డీసీఎం వ్యాన్ వేగంగా వెళుతూ టైరు పేలి పోవడంతో రోడ్డుపై బోల్తా పడింది. ఎండ వేడి వల్ల ఆ సమయంలో ఇతర వాహనాల రద్దీ తక్కువగా ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. వ్యాన్‌లో ఉన్న బస్తాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. కాగా ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 26, ఏప్రిల్ 2023

ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయడంలో జగన్ ప్రభుత్వం వైఫల్యం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు నగరంలోని గౌరీగోపాల్ సర్కిల్లో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహం దగ్గర ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపుమేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయ, కార్మిక విశ్రాంత కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి వారు చేపట్టిన ధర్నా కార్యక్రమం నిన్న విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా సహా కార్యదర్శి ఎస్ మునెప్ప సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ సిపిఎస్ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్, కంటింజెంట్, టైం స్కేల్, డైలీ వేస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు,స్కీం వర్కర్లు, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం చేయడంలో ఈ జగన్ ప్రభుత్వం తీవ్రంగా వైఫల్యం చెందిందని అన్నారు. సంఘాల నాయకులందరూ ఒక తాటిపైకి వచ్చి ఐక్యంగా ఉద్యమించాలని ఉద్యోగుల హక్కులను సాధించడంలో మా సీపీఐ రాష్ట్ర,జిల్లా కార్యవర్గం ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము వేతనాలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లకు మెరుగైన వేతనాలు తదితర హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐ డిమాండ్ చేస్తున్నది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా అమలు చేసిన పిఆర్సి వలన సర్వీసులో ఉన్న వారితోపాటు పెన్షనర్లు కూడా ఒక ఇంక్రిమెంట్ కోల్పోయారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో చెప్పినట్లు సిపిఎస్ ను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఇప్పటికే ఝార్ఖండ్,ఛత్తీస్‌ఘడ్, పంజాబ్, రాజస్థాన్ ,మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో పాత పెన్షన్ అమలు చర్యలు చేపట్టారు. సిపిఎస్ రద్దు చేయకపోతే ఈ ప్రభుత్వము తగిన మూల్యం

చెల్లించుకోక తప్పదు అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష, కేజీబీవీ,ఉపాధి హామీ, వెలుగు,104,108,102,ఏపీ సాక్స్,ఐసి డిఎస్, అంగన్వాడి,ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజనం, విఏఓ తదితర స్కీం వర్కర్ల వేతనాలు తదితర ప్రభుత్వ పథకాల్లో పని చేస్తున్న లక్షలాది మంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ గిరి కుమార్ రెడ్డి, మాజీ చైర్మన్ నాగ రమణయ్య, జిల్లా ట్రెజరర్ రామానాయుడు ,ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ మరియు అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు సమగ్ర శిక్ష ఉద్యోగులు ,కేజీబీవీలో పనిచేస్తున్న ఉద్యోగు లు, ఏపీ మోడల్ స్కూల్ ఉద్యోగులు దాదాపుగా 14 సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సస్పెన్షన్లు ఎత్తి వేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ ప్రకాష్ పర్యవేక్షణల పేరుతో వివిధ జిల్లాలలో వివిధ కారణాలతో అధికారులను, ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేయడం సరికాదని, ఆయన వైఖరిని ఖండిస్తూ రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు నేడు జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలలోను ఎస్ఎస్ఎసీ స్పాట్ కేంద్రంలో సుమారు వెయ్యిమంది అధికారులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారని కర్నూలు జిల్లా ఫ్యాక్టో చైర్మన్ ఎస్.గోకారి తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సకాలంలో పాఠ్య పుస్తకాలను విద్యాసంస్థలకు అందించని, నాణ్యమైన జీవీకే కిట్స్ అందించని అధికారులపైన నాణ్యమైన గుడ్లు, చిక్కీలు సరఫరా చేయని కాంట్రాక్టర్ల పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోగా కేవలం ఉపాధ్యాయులను మాత్రమే బాధ్యులను చేయడం సరికాదని వ్యవస్థలోని లోపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రోత్సాహకర పద్ధతిలవిద్యావ్యవస్థను ముందుకు

నడిపించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వైఖరికి నిరసనగా రేపు జిల్లాలో అన్ని అన్ని పాత తాలూకా కేంద్రాల్లో ఎరస్ఎస్సీ స్పాట్ కేంద్రం వద్ద భోజన విరామ సమయంలో జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టబోతున్నట్లు తెలిపారు. హెచ్ఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు ఓంకార్ యాదవ్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ మరియు నంద ం, కోశాధికారి ఆర్. సేవాలాల్ నాయక్, ఫ్యాప్టో సభ్య సం ఘం నాయకులు నవీన్ పాటిలు, రవికుమార్,మద్దిలేటీ, వెంకటరాముడు, గాఫార్, శేఖర్, ఇస్మాయిల్, రామచంద్రుడు హనుమంతు,మురళి,రాఘవేంద్ర,రాఘవరెడ్డి పాల్గొన్నారు.

పాదయాత్రకు బ్రహ్మరథం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం ఉదయం గవిగట్టు గ్రామ క్రాస్ వద్ద మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జీ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో మంత్రాలయం నియోజకవర్గంలోకి ప్రవేశించింది. నారా లోకేష్‌కు తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. ముందుగా చిన్నారులు, మహిళలు కలసాలతో స్వాగతం పలికారు. అందరికీ అభివాదం తెలుపుతూ ముందుకు కదిలారు. టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జిల్లా తెలుగు యువత నాయకులు దివాకర్ రెడ్డి, తెలుగు మహిళా అధ్యక్షులు నరవ శశిరేఖ, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, నాయకులు మల్లికార్జున, మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయ, అంజి, ముక్కన్న, మునిస్వామి, నాగప్ప, సర్దార్ భాష, మల్లకల్,వీరేష్ గౌడ్, శివ, మునెప్ప, సత్యగౌడ్, పెద్దయ్య, వెంకటరామిరెడ్డి, నర్సిరెడ్డి,ఈరన్నఅధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సకాలంలో డీడీలు చెల్లించాలి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని ప్రభుత్వచౌక డిపో డీలర్లు సకాలంలో డీడీలు చెల్లించాలని తహశీల్దారు హుస్సేన్ సాబ్ కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం డీలర్లు ,ఎండియు ఆపరేటర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తహశీల్దార్ హుస్సేన్ సాబ్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యవసర సరుకులను సక్రమంగా పంపిణీ చేసి మంచి పేరు సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవకతవకులు అవినీతికి పాల్పడకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే నిత్యవసర సరుకులు పంపిణీ ఆదేశించారు. బియ్యం, బ్యాళ్లు,చెక్కెర కోసం వెంటనే డీడీలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఎండియూ ఆపరేటర్లు ఉదయం ఆరు గంటలకి ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి నిత్యవసరకులు పంపిణీ చేయాలని ఉన్నారు. మూడు నెలల నుండి హమాలీలు అన్లోడ్ చేసిన కూలీలు తమకు అందలేదని గజ్జహల్లి పెద్ద గోనెహాలు. డీలర్లు తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు .గజ్జహల్లి ఎండియూ ఆఫ్ ఆపరేటర్ 90,000 బాకీ ఉన్నాడని ఇవ్వకుండా సతాయిస్తున్నాడని వాపోయారు. సామాన్యుల కూలీలు వెంటనే చెల్లించాలని తహశీల్దార్ హుస్సేన్ సాబ్ ,సిఎస్ఆర్ ఐ శ్రీదేవితో ఫోన్లో మాట్లాడారు.డీలర్ల సమస్యలు ఏమైనా ఉంటే తెలిపితే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఆర్ఐ దినోజకుమార్ చౌక డిపో డీలర్లు ఎండియు ఆపరేటర్లు వీఆర్వోలు ప్రహల్లాద నాగరాజ్ సిబ్బంది బసవ తదితరులు పాల్గొన్నారు.

ఇమామ్ అండ్ మౌజన్లు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

పథకాన్ని సద్వినియోగం చేసుకొండి

విశాలాంధ్ర - సి బెళగల్ : ఇమామ్‌లు మౌజన్లు కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గౌరవ వేతన పథకాన్ని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు జిల్లా,నంద్యాల జిల్లా యావన్మంది మస్జిద్ ముతవలీలు/ప్రెసిడెంట్లకు తెలియజేశారు. సదరు గౌరవ వేతనం పొందుటకు చేసుకున్న దరఖాస్తును కర్నూలు జిల్లా వక్ఫ్ బోర్డు ఆఫీసులో సమర్పించుకోవాలని ఈగౌరవ వేతనం కొరకు దరఖాస్తు చేసుకునేవారు మస్జిద్ బ్యాంకు అకౌంటు, మస్జిద్ పాన్ కార్డు/ప్రెసిడెంట్ పాన్ కార్డు,మూతవల్లి /ప్రెసిడెంట్ ఆధార్ కార్డు, 4. ఇమామ్ ఆధార్ కార్డు బ్యాంకు అకౌంట్, 5. మౌజాబ్ ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్, 6. అన్ని కలర్ జిరా క్స్ జతపరిచి కర్నూలు జిల్లా వక్ఫ్ బోర్డు ఆఫీసులో దరఖాస్తు వెంటపైన తెలిపిన పత్రములు జతపరిచి ఇవ్వవలెను అని మండల అభివృద్ధి అధికారి తెలియజేశారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

విశాలాంధ్ర- హొళగుంద : ప్రజలకు అందుబాటులో ఉంటానని జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీ అన్నారు.తహశీల్దార్ కార్యాలయంలో నూతన జూనియర్ అసిస్టెంట్ గా పదవి బాధ్యతలు చేపట్టారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని రెవిన్యూ సమస్యలు తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. తహశీల్దార్ హుస్సేన్ షాప్ రెవిన్యూ ఇన్స్పెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చానని అన్నారు.

ప్రజల కోసమే పని చేస్తాం

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్:27 వార్డ్‌లోని 68వ సచివాలయం పరిధిలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ

హించారు. ఎమ్మెల్యే వార్డులోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ, జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక,స్థానిక వార్డ్ కార్పొరేటర్ పల్లె శారద,కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు,నగర కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనులలో కూలీల సంఖ్య పెంచాలి

విశాలాంధ్ర - ఆస్పరి : గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పీడి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బిల్లేకల్లు అట్టేకల్లు, పుట్టుకలమర్రి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆకస్మికంగా తనిఖీ చేపట్టి పనులు పరిశీలించారు. రోజుకు ఎంతమంది కూలీలు పనిచేస్తున్నారు, ఎంతమంది కూలీలకు డబ్బులు జమకాలేదు తదితర విషయాలపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఉపాధి పనులకు కూలీలు అధిక సంఖ్యలో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజుకు రూ.272 కూలి వచ్చేలా పనిచేయాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా విజిలెన్స్ అధికారి సిద్ధ లింగమూర్తి, ఈసీ నాగముని కుమార్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ల్యాబ్‌లపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయానికి కూత వేటు దూరంలో పదుల సంఖ్యలో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ల్యాబ్లపైన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ఓ రామ గిడ్డయ్యకి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంగళారం ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న, జిల్లా నాయకులు రాజు, నగర నాయకులు హుస్సేన్‌బాషు, శరత్, పాల్గొన్నారు. శ్రీనివాసులు, బీసన్నలు మాట్లాడుతూ కర్నూల్

నగరంలో సందుల ప్రైవేట్ ల్యాబ్‌లు ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండానే విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తూ రక్త మలమూత్ర పరీక్షలు నిర్వహిస్తూ వేలకు వేలు దండుకుంటున్న చర్యలు తీసుకోవాల్సిన జిల్లా వైద్యశాఖ అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడక పోవడం శోచనీయమన్నారు. వీటి పైన గతంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఎలాంటి ప్రయోజనం లేదని ఇప్పటికైనా డిఎంఅండ్ హెచ్ ఓ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తగలకుండా వీటిపై చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు తక్కువ ధరకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నటువంటి మరి కొన్ని డయాగ్నొస్టిక్ సెంటర్స్ టెస్టులకు, స్కానింగ్ లకి వారు వసూలు చేస్తున్న ఫీజుల పట్టిని అందరికీ కనపడే విధంగా ప్రదర్శించాలని నిబంధన ఉన్నప్పటికీ వాటిని పాటించకుండా వేలకు వేలు దండుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ డయాగ్నోస్టిక్ సెంటర్లో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అయినా జిల్లా వైద్య శాఖ అధికారులు పట్టించుకోవడం సిగ్గుచేటు అన్నారు.సూపర్ స్పెషాలిటీ బ్లాక్ మొత్తం లైఫ్ లైన్‌డయాగ్నొస్టిక్ సెంటర్‌కు, గైనిక్, సర్జికల్ వార్డు, క్యాజువాలిటీలను, రాయలసీమ డయాగ్నోస్టిక్ అని పంచుకొని డాక్టర్లు మెసేజ్లు పంపితే వారి సిబ్బంది ద్వారా శాంపిల్ సేకరిస్తూ 500రూపాయల ఖర్చయ్యే పరీక్షలకు సైతం 3000 వసూలు చేస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. ఈ రెండు డయాగ్నస్టిక్ సెంటర్‌లపై క్రిమినల్ కేసు నమోదు చేసే విధంగా వారికి సహకరి స్తున్న డాక్టర్లపై సమగ్ర విచారణ జరిపించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని హాస్పటల్ సూపరింటెం డెంట్ నరేంద్రనాథ్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింద న్నారు.డి ఎంఅండ్ హెచ్ఓ, హాస్పటల్ సూపరింటెండెంట్ స్పందించి ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోకపోతే పూర్తి ఆధారాలతో ఏఐవైఎఫ్ జిల్లా కలెక్టర్ దృష్టికి డిఎంఈ దృష్టికి తీసుకెళ్లి అవసరమైతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేయండి

విశాలాంధ్ర ఆస్పరి : స్వార్థ రాజకీయాల కోసం దేశంలో కులం, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి మతవిద్వేషాగ్ని రగులుస్తున్న మతోన్మాద బిజెపికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ, సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరీ యాత్రను మంగళవారం బిల్లేకల్లు, పుట్టుకలమర్రి గ్రామా లలో నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ కూటమి దేశంలో మత ఘర్షణలను సృష్టిస్తూ మత విద్వేషాలను సృష్టించే కుట్ర చేస్తోందన్నారు. పేదలను విస్మరించి అదానీ,అంబానీల సేవల్లో మునిగి తేలుతూ దేశ సంపదను వారికి దొచిపెడుతోంద న్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటు పరం చేస్తోంద న్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ హామీ, రూ.15 లక్షల కోట్ల నల్ల ధనం ఏమైనాయని ప్రశ్నించారు. బిజెపి అధికారంలోకి రాకముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడచినా ఇప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. తొమ్మి దేళ్లగా ప్రజలను అడుగడుగునా బిజెపి మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, తిమ్మయ్య, పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, బడే సాబ్,శివన్న,రంగన్న,నాగేష్‌సిపిఎంనాయకులు ఈరన్న, శివ,రామాంజ నేయులు, ఏఐవైఎఫ్‌మండలఅధ్యక్షకార్యదర్శులులక్ష్మన్న, రమేష్, రంగస్వామి, చంద్ర,మల్లన్న, తిప్పన్న,శ్రీను,ఆంజనేయ,రామ,జయరాముడు,లక్ష్మన్న, నాగరాజులు పాల్గొన్నారు.

కర్నూలు : మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతం లో కలిపేయండని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్దేశాయి, సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం అన్నారు. కర్నూలు నగరంలోని జమ్మిచెట్టు ప్రాంతం నుండీ ప్రారంభమైన ప్రచార బేరి పాదయాత్ర సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు మొహమ్మద్ షరీఫ్ అధ్యక్ష తన జరిగింది. సీపీఐ, సీపీఎం,ల జిల్లా, నగర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు వైద్యశాల : కర్నూలు జిల్లా వామపక్ష నాయకులు చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా నిన్న సాయంత్రం చెన్నమ్మ కూడలిలో సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సభా కార్యక్రమానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, సిపిఎం నగర కార్యదర్శి సాయి బాబాలు అధ్యక్ష వహించారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, బతకన్న, సిపిఎం నాయకులు రమణమూర్తి, కల్లూరు 33వార్డు సభ్యులు,సీపీఎం పార్టీ కార్యవర్గ సభ్యులు నిర్మల, నగర కార్యదర్శి సాయి బాబా, మాజీ కార్పొరేటర్ రాముడు, పాల్గొన్నారు.

ఆదోనిటౌన్: మతోన్మాద మోడీని సాగనంపి రాజ్యాంగ విలువలను కాపాడుదామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.అజయ్ బాబు, కే.లక్ష్మీరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి యు.లక్ష్మీ నారా యణ అధ్యక్షతన జరిగింది. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఏ. విజయ్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.బి. నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకన్న, కల్లుబావిరాజు, నాయకులు షేక్షావలి ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు రమేష్, కుమార్ మండల అధ్యక్షులు అంజిత్ గౌడ్, నాయకులు నాగరాజు, వైటీ భీమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ రూరల్ : దేశాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నుండి కాపాడాలని కోరుతూ సీపీఐ-సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం దేవనకొండ మండల పరిధిలోని కె.వెంకటాపురం, పల్లెదొడ్డి, గద్దెరాళ్ల గ్రామాలలో ప్రచార బేరి పాదయాత్ర నిర్వహించడం జరిగిందని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులుబి.వీరశేఖర్, నరసరావులు తెలిపారు. సీపీఐ,సీపీఎం మండల నాయకులు.. సూరి, శ్రీనివాసులు,రవి రాజు,నగేష్, తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటికకు స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : గోనెగండ్ల మండలం అగ్రహారం గ్రామంలోని 244 సర్వే నెంబర్‌లో గల ఐదు ఎకరాల మొత్తం వంక పరం పోగు స్థలాన్ని గ్రామంలోని వాల్మీకుల తో పాటు బీసీ ఎస్సీ సామాజిక వర్గాల వారికి శాశ్వత ప్రాతిపదికన స్మశాన స్థలంగా కేటాయించాలని ఎమ్మిగనూరు తాలూకా వాల్మీకి సంఘం నాయకులు విజీఆర్ కొండయ్య, యాపిలయ్య, మురళి నాయుడు, రంగస్వామి, రాజ్ కుమార్ నాయుడులు డిమాండ్ చేశారు. అగ్రహారం గ్రామంలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన 60 సంవత్సరముల వృద్ధురాలైన మారెమ్మ గారు నిన్నటి దినం చనిపోవడం జరిగింది ఈమెను పూడ్చి పెట్టుటకు గాను (గ్రామపంచాయతీ వారు 244 సర్వే నెంబర్ గల ప్రభుత్వ పరం పోగు స్థలమును స్మశాన వాటికగా నిర్ధారించి తీర్మానించి నందున) స్మశాన వాటిక దగ్గరికి వాల్మీకులు వెళ్లగా ఆ స్మశాన స్థలం ప్రక్కనే ఉన్న ప్రైవేటు భూమి యజమాని మీరు ఇక్కడ పూడ్చి పెట్టడం వల్ల మా భూమికి ల్యాండ్ వ్యాల్యూ తగ్గుతుంది కావున ఇక్కడ మిమ్మల్ని పూడ్చిపెట్టనివ్వము అని అడ్డుకోవడం జరిగింది. ఈ విషయాన్ని మండల రెవెన్యూ, పోలీసు వారికి తెలియజేయగా నిర్లక్ష్య సమాధానంతో పట్టించు కోకుండా కాలయాపన చేయడంతో గ్రామ వాల్మీకి సోదరులు గ్రామంలోని మిగతా బీసీ, ఎస్సీ సోదరులతో కలిసి నిన్నటి దినం నుండి ఈరోజు మధ్యాహ్నం వరకు శవాన్ని పత్తికొండ, ఎమ్మిగనూరు రహదారిపై ఉంచి ధర్నా నిర్వహిస్తున్న విషయం గ్రామ వాల్మీకి సోదరుల ద్వారా తెలుసుకున్న తాలూకా వాల్మీకి సంఘం నాయకులు వెంటనే గ్రామంలోని స్మశాన వాటికను సందర్శించి ఎమ్మార్వో సీఐ మొదలైన అధికారులతో మాట్లాడి సమస్యను శాంతియుతంగా పరిష్కరించి అదే సర్వే నెంబర్లో శవాన్ని పూడ్చి పెట్టించడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృ తం కాకుండా శాశ్వత ప్రాతిపదికన స్మశాన స్థలాన్ని అధికారులు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. గ్రామ నాయకులు వెంకన్న, డీలర్ రంగన్న, రాముడు, రామానాయుడు, గోపాల్, పెద్దయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తుకు మంచి స్పందన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని వైఎస్ఆర్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులు బీవై రామయ్య, కొడుమూరు ఎమ్మెల్యే సుధాకర్, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డితో కలిసి పాల్గొన్నారు. అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా వాలెంటరీ, సచివాలయం ఏర్పాటు చేసి ఇంటి వద్దకే పాలనా అందిస్తున్నామన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- పత్తికొండ : పత్తికొండలో నేడు సీపీఐ తలపెట్టిన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజాసాహెబ్

పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని, మోడీ నియంతృత్వ విధానాలపై పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ప్రశ్నించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ధనవంతులకు కొమ్ముకాస్తూ, సామాన్య ప్రజలపై పెనుబారాలు మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఈ నెల 14 నుండి ప్రచార బేరి పాదయాత్రలు చేపట్టడం జరిగిందన్నా రు. పత్తికొండలో తలపెట్టిన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్‌లు హాజరవుతారని, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, మండల సహాయ కార్యదర్శి రంగన్న, నాయకులు వెంకటరామిరెడ్డి,ఎం.కె.సుంకన్న, జోహారాపురం కాశీ పాల్గొన్నారు.

డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-దేవనకొండ : మండలంలోని పెస్టిసైడ్,ఫర్టిలైజర్ దుకాణాదారులు అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని ఎడిఎ విజయమోహన్,ఎఓ సురేష్‌బాబు లు హెచ్చరించారు. స్థానిక సిఎల్ఆర్సీ భవనంలో మండలంలోని డీలర్లతో సమావేశం నిర్వహించారు. డీలర్స్ అందరు ప్రొడక్ట్ అమ్మిన తరువాత రైతుకు బిల్ తప్పనిసరిగా ఇచ్చి,సంతకం తీసుకోవాలన్నారు.పత్తి, మిరప విత్తనాలు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవన్నారు. సీడ్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్ సంబంధించిన వివరాలు స్పష్టంగా ఉండాలని,లూజ్, నకిలీ పత్తి విత్తనాలు విక్రయాలు నిర్వహిస్తే లైసెన్స్ రద్దు చేసి చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. సమావేశంలోఎఈఓజయరాం,తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ రాష్ట్రకార్యదర్శి రాక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పత్తికొండలో ఈనెల 26వ తేది జరుగనున్న బహిరంగ సభకు సీపీఐ రాష్ట్రకార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిదిగా హాజరైతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నరేంద్ర మోడీని గద్దె దింపుదాం. రాజ్యాంగాన్ని,లౌకికవాదాన్ని, కాపాడుకుందాం, అని కోరుతూ సీపీఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో ప్రచారబేరి కార్యక్రమంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టడం జరుగుతున్నని తెలిపారు. ప్రచారబేరి కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 26వ తేదీ నాడు పత్తికొండ పట్టణంలో సాయంత్రం 4గం..కు, స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి ప్రచారబేరి, ప్రజాప్రదర్శన, తేరుబజార్‌లో 5 గం. బహిరంగసభ జరుగుతుంది. ఈ బహిరంగసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్,కె .రామకృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్,పి.రామచంద్రయ్య సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పాల్గొంటారన్నారు. అధికసంఖ్యలోఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.

సచివాలయ ఉద్యోగులకు మెమోలు జారీ

విశాలాంధ్ర - ఆదోని : సమయపాలన పాటించకుండా విధులు పట్ల నిర్లక్ష్యం వహించే సచివాలయం ఉద్యోగుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోనీ 5వ, 6వ వార్డుల సచివాలయాలను సందర్శించి, రికార్డులను పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం 3నుండీ 5గంటల వరకు తప్పనిసరిగా సచివాలయంలో స్పందన నిర్వహిం చాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ,సమయపాలన పాటించని ఏడు మంది సచివాలయ ఉద్యోగులకు చార్జి మెమోలు జారీ చేశామన్నారు. 5వ వార్డు సచివాలయంలో ముగ్గురు, ఆరో వార్డు సచివాలయంలో నలుగురు సెక్రటరీలకు శాఖాపరమైన చర్యలు ఎందుకు తీసుకోరాదు సంజాయిసి ఇవ్వాలని నోటీసు జారీ చేసామన్నారు. రోజు వారీగా సర్వీసులు పెంచాలని ఇంటి పన్ను, కుళాయి పన్ను వసూళ్లలో పురోగతి సాధించాలని సూచించామన్నారు.రోజు వారీగా సచివాలయాలను తనిఖీ చేస్తామని, తనిఖీకి వెళ్ళినప్పుడు గైర్హాజరైతే చర్యలు తప్పని ఉద్యోగులకు హెచ్చరికలు జారీ చేశారు.

ఏప్రిల్‌లో పంట సాగు చేయవద్దు

విశాలాంధ్ర - వెల్దుర్తి : ఏప్రిల్ నెలలో ప్రతి పంట విత్తుకు అనుకూలం సమయం కాదు కావున రైతులు ఈ నెలలో ప్రతి విత్తనాన్ని విత్త వద్దు అని మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా అన్నారు మంగళవారం గోవర్ధనగిరి గ్రామంలోని

రైతు భరోసా కేంద్రాలను తనిఖీలు చేపట్టారు.

జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని

విశాలాంధ్ర - దేవనకొండ : ఎంజెపిఎపిబిసి ఫలితాలలో దేవనకొండకు చెందిన సరస్వతి ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థిని యం. మేఘన జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించడం జరిగింది. ఏప్రిల్ 16న పరీక్షలు రాయగా మంగళవారం ఫలితాలు వెలువడ్డాయి. పాఠశాలకు చెందిన మేఘన జిల్లా మొదటి ర్యాంకు సాధించగా అదే పాఠశాలకు చెందిన ఉషారాణి 16వ ర్యాంకు,



నాని 98వ జిల్లా ర్యాంకులు సాదించిన్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ముజిబుర్ రెహమాన్ తెలిపారు.ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకుపాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య

విశాలాంధ్ర ఆస్పరి : పాత కక్షలతో ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటన మండల పరిధిలోని కల్లపర్రి గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కారుమంచి గ్రామంలో గత 15సంవత్సరాల క్రితం బోయ చెన్నయ్య హత్య కేసులో ప్రధాన నిందితుడు బోయ హనుమంతు(48) అని తెలిపారు. చెన్నయ్య హత్య జరిగినప్పటి నుండి కారుమంచి గ్రామాన్ని వదిలిపెట్టి దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామంలో హనుమంతు భార్య పిల్లలతో జీవనం చేస్తున్నాడు. అయితే మంగళవారం బైలు పత్తికొండ గ్రామంలో తన బంధువులు సుంకులమ్మ దేవరను చేశారు. ఈ దేవరలో పాల్గొని బోయ హనుమంతు తో పాటు మరో ఇద్దరు మోటార్ సైకిల్ పై పొట్లపాడు గ్రామానికి సాయంత్రం తిరిగి వెళుతుండగా కల్లుపర్రి గ్రామ సమీపంలో ప్రత్యర్థులు వేటకుడవలతో దారుణంగా హత్య చేయడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై వరప్రసాద్ పోలీసు సిబ్బందితో సంఘటన స్థలాన్నికి చేరుకొని వివరాల సేకరిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, హత్యకు పాల్పడిన నిందితులు కోసం పోలీసులు గాలింపు చేపట్టామని తెలిపారు.

అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - కృష్ణగిరి : జగనన్న సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తోగార్చేడు గ్రామంలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను పాలనను వివరించారు.మండల అధ్యక్షులు వెంకటరామరెడ్డి, జెడ్పిటిసి కేఈ సుభాషిని ,మండల అధికారులు, గ్రామ నాయకులు దస్తగిరి ,రామచంద్రుడు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ పోస్టులకు పేర్లు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్లు, తత్సమాన క్యాడర్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సీనియార్టీ లిస్టులో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సంబంధిత ధ్రువపత్రాలతో సర్వీస్ రిజిస్టర్ లో 26తేదిన ఉదయం 11గంటలకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవాలని డిఇఓ సూచించారు.